రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దానితీ

రైతు బలం... దేశం బలం

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 18-06-2026 మంగళవారం
- పేజీలు : 08

# ఆదిరైత

## వ్యవసాయ పత్రిక

(టీ మీడియా అనుబంధం)

తెలుగు రాష్ట్రాల రైతన్నల కోసం... రైతన్నల గొంతుక



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సమాచారం | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకమ | మార్కెట్ ధరలు

## కెనాల్ సర్వే పనులను అడ్డుకున్న గిరిజనులు



**టీ మీడియా, జూన్ 18, 2026, మహబూబాబాద్ :**

మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గార్ల మండలం దుబ్బగూడెం సమీపంలో మునేర్వేరు వాగు పై ప్రభుత్వం నిర్మించనున్న పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్ట్ సర్వే పనులను గిరిజనులు అడ్డుకున్నారు. తమ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే పాలేరు లింక్ కెనాల్ ప్రాజెక్టు ఒప్పుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ చరలంత్రీ నిరసస్తూ బద్దారం గిరిజనులు రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చాప్తెనా చస్తాము తప్ప భూములను వదులుకోబోమని హెచ్చరించారు. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మార్కెట్‌లో కాంట్రాక్టర్ దౌర్జన్యం



**వేములవాడ :** వేములవాడ పురపాలక సంఘం పరిధిలో లైజబార్ కాంట్రాక్టర్ హక్కులు దక్కించుకున నిర్వాహకులు రైతులు, చిరువ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. కేవలం రూ. 20 లు మాత్రమే చెల్లించనున్నా ఒక్కో పెట్టకు రూ. 30 నుంచి 50 వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మార్కెట్ కు తెచ్చిన మామిడి పండ్లను రూ. 200 డిమాండ్ చేయడంతో అంత ఇచ్చుకోలేనని పంద దూాయలు ఇస్తానని చెప్పినప్పటికీ కాంట్రాక్టర్ పండ్ల పెట్టలను తన్ని రోడ్డుపై చిందరవందర చేశారు. నెల రోజుల క్రితం మిర్చి రైతులపై కూడా ఇలాగే దాడులు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఎలాంటి రసీదులు ఇవ్వకుండాచే దాడులకు పాల్పడుతున్నాడని, కాంట్రాక్టర్ ఆగడాలపై సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు.

## ఉద్యాన శాఖ అద్భుత పథకాలు

సాంప్రదాయ పంటలైన వరి, పత్తి, సోయా వంటి వాటితో పోలిస్తే ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా రైతులు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు. రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా భారీగా రాయతీలను కల్పిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

### సూక్ష్మ సేద్య పథకం

బిందు, తుంపర సేద్యం పరికరాల కొనుగోలుపై ఎస్సీ, ఎస్టీ రైతులకు **100%**, బీసీ రైతులకు **90%**, ఇతర రైతులకు **80%** వరకు రాయితీ.

### సేద్యపు కుంటల నిర్మాణం

నీటి ఎద్దడిని తట్టుకోవడానికి సేద్యపు కుంటల నిర్మాణానికి ఎకరానికి రూ. **8,000** వరకు సబ్సిడీ.

### రాష్ట్రీయ ఉద్యాన మిషన్

మామిడి, జామ, నిమ్మ, ఆయిల్‌పామ్ వంటి పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహకాలు.

### నాణ్యమైన నారు పథకం

కూరగాయల సాగును తక్కువ పెట్టుబడితో లాభసాటిగా మార్చేందుకు నాణ్యమైన హైబ్రిడ్ నారును రాయితీపై సరఫరా.

### తీగజాతి కూరగాయల పథకం

పందిళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చులో **50%** సబ్సిడీ. గరిష్టంగా రూ. **1** లక్ష వరకు రాయితీ.

### రాష్ట్ర వెదురు మిషన్

పొలం గట్ల మీద వెదురు నాటడం ద్వారా అదనపు ఆదాయం. **50%** రాయితీపై వెదురు మొక్కలు. ఎకరానికి గరిష్టంగా **130** మొక్కలు.

### ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత డివిజన్ కార్యాలయాలను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు.



Published From :
Hyderabad, Telangana
www.tmedia.in
info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :